క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జస్టిస్ సూరేపల్లి నందా

రామగిరి(నల్లగొండ): సమాచార హక్కు పరిరక్షణ సమితి 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా ఆవిష్కరించారు. గురువారం హైదరాబాద్‌లోని హైకోర్టులో సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ బొమ్మర బోయిన కేశవులు, కార్మిక శాఖ తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది డీఎల్.పాండుతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి జనరల్ సెక్రటరీ డా.పుప్పాల ధర్మరాజు పాల్గొన్నారు.

నాంపల్లి: టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని గురువారం మండల కేంద్రంలోని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల విద్యాధికారి గురువారావు, సిలువేరు నారాయణ, రఘువర్ధన్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, సంజీవరావు, నక్క యుగేందర్, పున్న కృష్ణయ్య, మెతాబ్ ఘనీ, జంపాల అనిల్ తదితరులు ఉన్నారు.

ఏపీ సీఎం జగన్‌ను కలిసిన చిరుమర్తి



ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించేందుకు గురువారం ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా జగన్‌ను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కలిశారు.

మెస్ చార్జీలు విడుదల చేయాలి

నల్లగొండ టౌన్: సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు గత మార్చి నుంచి నేటివరకు మెస్ చార్జీలు విడుదల చేయని కారణంగా హెచ్‌డబ్ల్యూఓలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పులు చేసి విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని అన్నారు.

డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పూర్ణచందర్

నకిరేకల్ : స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా నియమితులైన డాక్టర్ గాదరి పూర్ణచందర్‌ను గురువారం నకిరేకల్‌లోని తెలంగాణ ఉద్యమకారులు సన్మానించారు. గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ఆయన నకిరేకల్‌కు పదోన్నతిపై వచ్చారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి రమేష్, గాదే శివ, వంటిపాక రాము, సతీష్, విక్రమ్, ఉప్పుల సైదులు, తిరగమల్ల నాగరాజు, నల్గొండ మహేష్, రఘు, మండల సతీష్, చింత నరేష్ పాల్గొన్నారు.

నేడు బీఆర్‌ఎస్ సమావేశం

మర్రిగూడ: మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ గురువారం తెలిపారు. సమావేశానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్య కార్యకర్తలతోపాటు బూత్ కమిటీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

విద్యార్థినులకు చేయూత



విద్యార్థినికి కిట్ అందజేస్తున్న మౌనిక

నకిరేకల్ : స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో చదివిన విశ్వనాథుల మౌనిక తన వంతుగా అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు చేయూతనందించారు. నకిరేకల్‌కు చెందిన మౌనిక స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి పూర్తి చేసి బాసర ట్రిపుల్ ఐటీలో 2014–15 విద్యా సంవత్సరంలో చదువు ముగించుకుని అగ్గోటెక్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. ఆమె ఉద్యోగం చేస్తున్న కంపెనీ యాజమాన్యం స్థాపించిన సొక్స్యా అనే ఎన్‌జీఓ ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్ జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థినులకు రక్తస్రావం అనే అంశంపై అవగాహన కల్పించి కిట్లను అందజేశారు. అమ్మాయిలు ఏదైనా సమస్య వస్తే ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బండారు మణి తేజ, అశోక్, ముత్యం, పాఠశాల ఉపాధ్యాయుడు నాగదుర్గప్రసాద్ పాల్గొన్నారు.

అడ్డగోలుగా గ్యాస్ బిల్లు వసూలు

- సిలిండర్‌పై అదనంగా రూ.70 వరకు తీసుకుంటున్న నిర్వాహకులు
- ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు



మునుగోడులో గ్యాస్ తీసుకుంటున్న వినియోగదారులు

మునుగోడు : తాము ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్లుగా మారింది వంట గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల తీరు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో గ్యాస్ వినియోగదారుల నుంచి ఏజెన్సీ నిర్వాహకులు అడ్డగోలుగా బిల్లు వసూలు చేస్తున్నారు. వంట గ్యాస్ సిలిండర్ ధర విపరీతంగా పెరగడంతో మునుగోడు మండలంలోని చాలామంది గ్యాస్ వినియోగదారులు కట్టెల పొయ్యిని తిరిగి ఆశ్రయిస్తున్నారు.

అదనంగా రూ.60 నుంచి రూ.70 వసూలు..

వంట గ్యాస్ సిలిండర్ ధర రోజురోజుకూ అధికమవుతోంది. ప్రస్తుతం గ్యాస్ ధర రూ.960కి చేరుకుంది. పెరిగిన ధరను సబ్సిడీ రూపంలో ప్రభుత్వం గతంలో తిరిగి లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేసేది. కానీ ఇటీవల ఆ సబ్సిడీ నామమాత్రానికే పరిమితమైంది. దానికి తోడు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ప్రభుత్వ ధరకు అదనంగా రూ. 70కి పైగా వసూలు చేస్తున్నారు. వంట గ్యాస్ కొనాలంటే రూ.1050 చెల్లించాల్సి వస్తోంది. దీంతో కేంద్ర ప్రభుత్వం నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఉజ్వల యోజనలో అందించిన గ్యాస్ కనెక్షన్ ప్రయోజనం లేకుండా పోతోంది. ఉచిత గ్యాస్‌లు తీసుకున్న పేదలు తిరిగి వాటిని రూ.1050 పెట్టి నింపుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మునుగోడు మండల వ్యాప్తంగా దాదాపు 30వేలకు పైగా గ్యాస్ వినియోగదారులు ఉంటే అందులో ప్రస్తుతం 20 వేల మంది మాత్రమే గ్యాస్‌ని వినియోగిస్తున్నారు. మిగిలిన వారందరు గతంలో వలె కట్టెల పొయ్యి పైనే వంట చేసుకుంటున్నారు.

బిల్లులు ఇవ్వకుండానే..

ఐదేళ్ల క్రితం వరకు మునుగోడులో గ్యాస్ ఏజెన్సీ లేకపోవడంతో మండలంలోని ప్రజలు చిట్యాల, నల్లగొండలోని గ్యాస్ ఏజెన్సీల వద్ద గ్యాస్ కనెక్షన్లు పొందారు. అలా మండలవ్యాప్తంగా దాదాపు 15వేలకు పైగా గ్యాస్ వినియోగదారులు కనెక్షన్లు తీసుకున్నారు. వారంలో రెండు మార్లు ఏజెన్సీ నిర్వాహకులు ఆటోల్లో గ్యాస్ సిలిండర్లు తీసుకొని సరఫరా చేస్తున్నారు. అందుకు రవాణా చార్జీల నిమిత్తం రూ.15లోపు తీసుకోవాలి. కానీ అదనంగా రూ.60 నుంచి రూ.70 వరకు తీసుకుంటున్నారు. ఇప్పటికే పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు రవాణా చార్జీలు కలుపుకొని రూ.1050 చెల్లించాల్సి వస్తోంది. గ్యాస్ ధర ఎంత ఉందని వినియోగదారుడు అడిగితే బిల్లులు రావడం లేదని, ఉన్న ధరకు రూ.10 ఎక్కువ తీసుకుంటున్నామని రవాణా చేసే సిబ్బంది చెబుతున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్యాస్ ఏజెన్సీల అదనపు వసూళ్లను నియంత్రించాలని వినియోగదారులు కోరుతున్నారు.

రూ.70 అదనంగా తీసుకున్నారు



నేను నల్లగొండలోని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో కనెక్షన్ తీసుకుని గ్యాస్ వినియోగిస్తున్నా. గ్యాస్ ధర కంటే అదనంగా రూ.70 రవాణా చార్జీ పేరుతో వసూలు చేస్తున్నారు. బిల్లు అడిగితే రావడం లేదని, తాము చెప్పిన ధరకు తీసుకోవాలని, లేదంటే ఊరుకోవాలని బెదిరిస్తున్నారు. నిబంధనల ప్రకారం తీసుకుంటే బాగుండు.

– ఉడుగుండ్ల స్వామి, గ్యాస్ వినియోగదారుడు, చొల్లేడు

విచారణ చేసి చర్యలు తీసుకుంటాం

గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వినియోగదారులకు గ్యాస్ అందించాలి. రవాణా చార్జీలు రూ.15 కంటే అదనంగా తీసుకోవద్దు. అదనంగా తీసుకుంటున్న వారిపై త్వరలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. వినియోగదారులు తప్పకుండా బిల్లు తీసుకుని డబ్బులు చెల్లించాలి. అదనంగా డబ్బులు ఇవ్వొద్దు.

– విజయ, డీటీ, చండూరు

సేవకు మారుపేరు క్రిస్టియన్లు



కేక్ కట్‌చేస్తున్న పాస్టర్లు

నల్లగొండ: క్రిస్టియన్లు సేవకు మారుపేరని ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రైస్తవ సంఘం చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రేకల భద్రాద్రి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నల్లగొండ నియోజకవర్గంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో క్రైస్తవుల పాత్ర ఎంతో ఉందన్నారు. పలువురు పాస్టర్లు మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో క్రైస్తవులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి–సబిత దంపతులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ పాస్టర్ పిఆర్ డేవిడ్, సిస్టర్స్ సిల్వియా డేవిడ్, ప్రవీణ్, విలియమ్స్, సామెల్, పురుషోత్తం, జేమ్స్, క్రిస్టఫర్, ప్రసాద్ సామెల్, కాశీమల్ల సరోజమ్మ, సుందర్‌రాజ్, విజయ్, వినోద్, రంజిత్, మధుసూదన్, జాన్ పాస్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి



లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చొక్కారావు, జగన్మోహన్‌రావు

నల్లగొండ టూటౌన్: డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ సురదాస్ భవన్‌లో అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డ్వాబ్ ప్రధాన కార్యదర్శి, ఏబీసీబీ ఉపాధ్యక్షుడు పానుగోటి చొక్కారావు మాట్లాడుతూ అంధులకు అన్ని బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పూర్వ విద్యార్థులు మిఠాయిలు పంచారు. బోయినపల్లి జగన్మోహన్‌రావు, నాగులంచ వెంకటేశ్వర్‌రావు, పూర్వ విద్యార్థులు సతీష్, సైదులు, మహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న ఆటో కార్మికులు

కట్టంగూర్ : ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ గురువారం కట్టంగూర్‌లో ఆటో యూనియన్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికుల బతుకులు రోడ్డున పడ్డాయన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులు జీవనం కోల్పోయారని, ప్రభుత్వం స్పందించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో భిక్షాటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో దాసరి ప్రవీణ్, నాగేష్, కొప్పు రాములు, లతీఫ్, తండు నాగయ్య, గోపాల్, అంజి, నాగరాజు, వెంకటేశం పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం



డివైడర్‌ను పరిశీలిస్తున్న అధికారులు

నల్లగొండ టూటౌన్: జిల్లా కేంద్రంలో ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు అన్నారు. హైదరాబాద్ రోడ్‌లో తరచుగా ప్రమాదాలు జరుగుతుండడంతో గురువారం మున్సిపల్, ఆర్అండ్‌బీ, ట్రాఫిక్ పోలీసులు, రోడ్డు పనుల ఏజెన్సీతో కలిసి బ్లాక్ స్పాట్‌లను పరిశీలించారు. ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, యూటర్న్‌ల వద్ద బొల్లార్డ్స్ ఏర్పాటు, ఆక్రమణల తొలగింపు, ట్రాఫిక్ స్టడ్స్ తదితర వాటిని ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ ఈఈ రాములు, ఆర్అండ్‌బీ ఈఈ ఎం. యాకుబ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఎల్ పరిశ్రమ విస్తరణ నిలిపివేయాలని వినతి

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో గల ఎంపీఎల్ పరిశ్రమ విస్తరణ నిలిపివేయాలని, ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, యువకులు గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వెలిమినేడులో వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఎంపీటీసీ దేశబోయిన స్వరూపనర్సింహ, వడ్డేపల్లి శివప్రసాద్, అంతటి సాయికుమార్, కూరాకుల శివకుమార్, మేడి ప్రవీణ్, కంచుకొమ్ముల దయాకర్, దేవరాజ్, పగడాల నవీన్, కోరగోని దుర్గాప్రసాద్‌తో పాటు మరికొందరు వినతిపత్రం ఇచ్చినవారిలో ఉన్నారు.

ఉద్యమకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

చిట్యాల: ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర ఏర్పాటు అనంతరం మృతిచెందిన ఉద్యమకారుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ కోరారు. చిట్యాలలోని పదో వార్డులో ప్రజాపాలన కార్యక్రమంలో గురువారం ఆయన ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2009 నుంచి 2014 వరకు మాత్రమే కాకుండా 2001 నుంచి జరిగిన తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కేసులు నమోదైన వారితోపాటు జైలు శిక్ష అనుభవించిన వారిని గుర్తించి పథకాలను అందజేయాలన్నారు. ఉద్యమకారుల గుర్తింపులో పారదర్శకత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్, కోసనం అశోక్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఆర్టీఓ



బొకే అందజేస్తున్న ఉప్పల్ ఆర్టీఓ రవీందర్

నార్కట్‌పల్లి : మండల కేంద్రానికి చెందిన పుల్లెంల రవీందర్ ప్రస్తుతం ఉప్పల్ ఆర్టీఓగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా గురువారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లో రవీందర్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు

నల్లగొండ క్రైం : మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ సీఐ దానియల్ అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు వారి కుటుంబ సభ్యులకు ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌లో కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రమాదాలు జరిగితే ఇరు కుటుంబాల్లో విషాదం నెలకొంటుందని, గారాబానికి వాహనం ఇస్తే ప్రాణాలు పోతాయని ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండి, డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

13న జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చండూరు(గట్టుప్పల్) : స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 13న జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు లైట్ అండ్ లైఫ్ యూత్ గట్టుప్పల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గట్టుప్పల్‌లో నిర్వహిస్తున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. టోర్నమెంట్ పత్రాలను గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో ఆవిష్కరింపజేశారు. పూర్తి వివరాలకు 8008884237 నంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు దోర్నల వినయ్‌కుమార్, భీమగాని సుభాష్, ఇడెం విజయ్‌కుమార్, పెదగాని లింగస్వామి, గుర్రం శ్రీను, అప్పం భాస్కర్, నేలంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడికి నివాళి

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో సీపీఎం సీనియర్ నాయకుడు పెద్దగాని రాములు ఐదో వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సీపీఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టు శివకుమార్, సీపీఎం మండల కమిటీ సభ్యుడు కర్నాటి సుధాకర్, సింగిల్ విండో డైరెక్టర్ అచ్చిన శ్రీనివాస్, గట్టుపల్ టౌన్ కార్యదర్శి ఖమ్మం రాములు, కర్నాటి తుకారం తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి



శాలిగౌరారం : మాధారంకలాన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీటీసీ ఎర్ర రణీల



నార్కట్‌పల్లి : పోతనేనిపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ పద్మ



నల్లగొండ టూటౌన్: దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



నాంపల్లి: దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



గట్టుప్పల్ మండలం వెల్మకన్నెలో మాట్లాడుతున్న తహసీల్దారు లావణ్య



చిట్యాల: వెలిమినేడులో దరఖాస్తు స్వీకరిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలకు అర్హులైన ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని కేతేపల్లి, తుంగతుర్తి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. కేతేపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే వీరేశం పాల్గొని మాట్లాడుతూ ఎలాంటి అవినీతికి తావులేకుండా ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, సర్పంచులు జటంగి ముత్తమ్మ, కొండ సరితసైదులు, కోట వెంకటేశ్వరావు, తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ హరికృష్ణ, పీఆర్, ఆర్‌డబ్ల్యూస్ ఏఈలు సంపత్‌కుమార్, మౌనిక పాల్గొన్నారు.

హామీలు అమలు చేసేందుకే ప్రజాపాలన

చిట్యాల: ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి సంక్షేమ పథకాల అమలుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. వెలిమినేడును నూతన మండలంగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.దశరథ, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మపాపయ్య, ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నర్సింహ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, కొంపెల్లి వెంకట్‌రెడ్డి, అంశల సత్యనారాయణ, కాటం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్: ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని కల్మెర, కురుమర్తి, నారెగూడెం గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. కల్మెర, కురుమర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, ఎంపీడీఓ సునిత, ఎంపీఓ అథర్ ఫర్వేజ్, సర్పంచ్‌లు గుర్రం సైదులు, పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, ఎంపీటీసీ మాద యాదగిరి, బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్, మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, పెద్ది సుక్కయ్య, ధార భిక్షం, బూరుగు శ్రీను, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నకిరేకల్ మండలంలో..

నకిరేకల్ : మండలంలోని నడిగూడెం, ఓగోడు గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, సర్పంచులు మాద నాగరాజు, అబ్బగోని విజయలక్ష్మి శ్రీనివాస్, ఎంపీటీసీ లోడే సాగర్, ఉప సర్పంచ్ దుబ్బాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలు కోసమే దరఖాస్తుల స్వీకరణ

శాలిగౌరారం: అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరు గ్యారంటీలను అమలు చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరిస్తోందని జెడ్పీటీసీ ఎర్ర రణీల అన్నారు. శాలిగౌరారం మండలంలోని మాధారంకలాన్, వంగమర్తి, తక్కెళ్ళపహాడ్ గ్రామాల్లో గురువారం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మాధారంకలాన్‌లో 1020 దరఖాస్తులు, వంగమర్తిలో 756, తక్కెళ్ళపహాడ్‌లో 531 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్విని, వైస్ ఎంపీపీ కందుల అనితారెడ్డి, తహసీల్దార్ పాల్ సింగ్, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎంపీఓ సుధాకర్, సర్పంచ్‌లు జేరిపోతుల మంజుల, గాయం నికోల్ రెడ్డి, ఎంపీటీసీ నోముల జనార్దన్, పీఏసీఎస్ డైరెక్టర్ నోముల రవి, జేరిపోతుల చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో 13,535 దరఖాస్తుల స్వీకరణ

నార్కట్‌పల్లి : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పోతనేనిపల్లి, ఎనుగులదోరి, చిన్ననారాయణపురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించగా 703 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 23 గ్రామ పంచాయతీల్లో 13,535 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ పద్మ, ఎంపీడీఓ యాదగిరి పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రదీప్, మోహన్, గిరి ప్రసాద్, మోహన్, ఆర్ఐ తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్: అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకాల కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని వివిధ వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 6వ తేదీ వరకు అన్ని వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, మున్సిపల్ ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: ప్రభుత్వం అందించనున్న ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామాల్లో నిర్వహిస్తున్న అభయహస్తం దరఖాస్తుల స్వీకరణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఆర్.భాస్కర్ గౌడ్ కోరారు. గురువారం మండలంలోని కొరటికల్ గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. మునుగోడు మండలంలో ఇప్పటి వరకు 21 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి 8170 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించామన్నారు. మిగిలిన 6 గ్రామాల్లో శుక్ర, శనివారాల్లో గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లూరి పద్మలింగయ్య, ఎంపీటీసీ మందుల లక్ష్మమ్మబీరప్ప, డిప్యూటీ తహసీల్దార్ ఎన్.నరేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల్) : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. గురువారం చండూరు మండలం బంగారిగడ్డ, శిర్దేపల్లి, తుమ్మలపల్లి, గట్టుప్పల్ మండల పరిధిలో వెల్మకన్నె గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.

నాంపల్లి: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా మొత్తం 2,130 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. తహసీల్దార్ దేవసింగ్, ఎంపీడీఓ శేషుకుమార్, సత్యనారాయణ, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి ఫూలే జయంతి

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని నెమ్మాని హైస్కూల్‌లో గురువారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి ఫూలే జయంతి నిర్వహించారు. నార్కట్‌పల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని మహిళా ఉపాధ్యాయులకు సన్మానించారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు భానుప్రకాశ్, వెంకన్న, నీరజ, దేవపాల, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

టీఎస్ యూటీఫ్ 2024 సంవత్సరం క్యాలెండర్‌ను నార్కట్‌పల్లిలో గురువారం ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి శేఖర్‌రెడ్డి, వాయిస్ ఆఫ్ తెలంగాణ పత్రికా కన్వీనర్ భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.